# పరలోకము, పరిశుద్ధ పట్టణము, నూతన యెరూషలేము

## పరలోకము :

సిలువ వేయబడిన దొంగ పశ్చాత్తాపపడి పాపక్షమాపణ పొందినపుడు యేసు ప్రభువు ఇలా చెప్పారు. నేడు నీవు నాతో కూడా నిశ్చయముగా పరదైసులో ఉందువు. (లూకా 23 : 43)

### పరలోకం నిజం అది నీ స్వంతం కాగలదు

**పరలోకం ఎలా ఉంటుంది ?**



1. నిత్య సంతోషము, ఆనందం - దుఃఖం, నిట్టూర్పులు ఉండవు (యెషయా 35:10)
2. పాడుట, స్తుతిచేసి దేవునిని ఆరాధించుట (ప్రకటన 5 : 9-14, 19 : 1-8)
3. మరణము, విషాదము, ఏడ్పు, బాధ, శాపము, చీకటి, అపవాది లేవు (ప్రకటన 20 : 10, 21:4, 22 : 1-5) అక్కడ ఆసుపత్రి, పోలీస్ బలగం, చెరసాల, శ్మశానం, అంబులెన్సు వగైరా ఉండవు.
4. పరలోకరాజ్య పరిపాలనలో జంతువుల మధ్య చక్కని సదవగాహన, సహవాసము ఉంటుంది (యెషయా 11 : 6-9)
5. క్రొత్త ఆకాశము, క్రొత్త భూమి సృష్టించబడుతుంది. (యెషయా 65 : 17, 66:22, 2 పేతురు 3:13, ప్రకటన 21:1)
6. క్రొత్త యెరుషలేము పట్టణము శుద్ధమైన లేక మేలిమి బంగారముతో నిర్మించబడుతుంది. ఇది 1,400 నుండి 1,500 మైళ్ళు ఎత్తు, పొడవు, వెడల్పు గలది. దానియొక్క గోడలు సూర్యకాంతములు, వీధులు స్వచ్ఛమైన సువర్ణము. ఎప్పుడూ తెరచియుండే ముత్యములతో పొదగబడిన గుమ్మములు కలిగి ఉంటుంది. (ప్రకటన 21 : 15-27) ఆ పరిశుద్ధ పట్టణ నిర్మాణకుడు, శిల్పి దేవాదిదేవుడు. (హెబ్రీ 11:10) వెలుగు నిచ్చుటకు సూర్యచంద్రులు అవసరం ఉండదు. గొర్రెపిల్లయే దీపము (ప్రకటన 21:23, ప్రకటన 22:5) జీవనది, జీవవృక్షము, దేవుని సింహాసనము, గొర్రెపిల్ల దేవుని పట్టణములో ఉన్నవి. (ప్రకటన 22 : 1-5)
7. ఈ లోకములో జీవించేకన్నా క్రీస్తుతో కలిసి జీవించుట మిన్న (ఫిలిప్పీ 1 : 21, 23)
8. దేవునిని ప్రేమించేవారికి (యాకోబు 2:5) మరియు నీతిని ప్రేమించే వారి కొరకు (మత్తయి 25 : 34-40) సిద్ధపరచబడియున్నవి.

**మనము చనిపోయిన తరువాత ఏలాగున పరలోకము చేరుకొనగలము ?**

1. మనపనుల ద్వారా కాదుగాని, దేవుని కృపనుబట్టి చేరుకోగలము. (ఎఫెసీ 2 : 8, 9)
2. నేరుగా, నిజాయితీగా యేసుప్రభువు వద్ద నుండి దొంగ పాపక్షమాపణ పొందిన విధముగా (లూకా 23 : 42, 43) (యోహాను 5 : 39, 40) దేవునికి నీ హృదయం తెలుసు. కాబట్టి నిజాయితీగా ప్రవర్తించాలి.
3. నీ తల్లిదండ్రులు, భార్య, పిల్లలు, సహోదరి, సహోదరులు, నీ స్వంత ప్రాణముకన్నా ఎక్కువగా యేసు ప్రభువును ప్రేమించాలి. (మత్తయి 10:37, లూకా 14:26). ఒకడు తనకున్న సమస్తమును విడిచిపెడితేగాని నా శిష్యుడు కాలేడు. అని యేసు చెప్పెను (లూకా 14:33)
4. నిన్ను నీవు ఉపేక్షించుకొని నీ శిలువనెత్తుకొని ప్రతిరోజు ఆయనను వెంబడించాలి (లూకా 9:23)

నిత్య సంతోషము, ఆనందము, ఘనత, మహిమ, మరియు శాంతి

మరణము, దుఃఖం, ఏడ్పు, ఏ విధమైన బాధలు లేవు

**క్రీస్తుతో కలసి నిత్యము జీవించండి**

5. యేసు ప్రభువు కొరకు ఏమి చేయడానికైనా, చివరకు మరణించడానికైనా సిద్ధముగా ఉండాలి (మత్తయి 10:39, లూకా 17:33, ప్రకటన 12:13)

6. మంచిపనులు చేయుటలో ఆసక్తి కలిగియుండి, విసుగులేకుండా ఉంటే దేవుడు నిత్యజీవమును అనుగ్రహిస్తాడు (రోమా 2:7)

7. పరిశుద్ధాత్మను సంతృప్తిపరిచే విధముగా విత్తితే నిత్యజీవమనే పంటను కోసెదము (గలతి 6 : 8, 9)

8. నిత్యమైన రక్షణ అనుగ్రహించే దేవుడు గనుక ఆయనకు విధేయులై ఉండాలి (హెబ్రీ 5:9)

9. క్రీస్తు కొరకు జీవించాలి (ఫిలిప్పీ 1:21)

10. దేవుని కుమారుని కలిగిన వారికి జీవము ఉంటుంది. ఆయన కలిగి ఉండని వారికి జీవము ఉండదు (1 యోహాను 5:12)

**నీకు రక్షణ ఎంత అవసరమో తెలుసా ?**

ధనం, స్నేహితులు, పేరు, ప్రతిష్ఠ లేక ఈ ప్రపంచమంతటి కన్నా నిత్యజీవము ప్రాముఖ్యమైనది. ఈలోక విషయాల కొరకు నీ ఆత్మను నాశనము చేసుకొనవద్దు (మార్కు 8:36) "నిత్యజీవము శాశ్వతము కనుక నీ రక్షణ చాలా ముఖ్యమైనది." "యేసుక్రీస్తు యెడల నీవు నిజాయితీ, విశ్వాసము కలిగియుండుట లేక కలిగియుండకపోవుట నీ భావి జీవితము మీద నిత్యత్వము మీద ప్రభావం చూపుతుంది. చాలా మంది తమ ఉద్యోగాలను, భార్యను, స్నేహితులను, కుటుంబమును, ఆస్తిపాస్తులను త్యాగము చేసి చివరకు చెరసాలలో కూడ జీవనము చేసి రక్షణ సంపాదించుకొన్నారు. మరియు రక్షణను కాపాడుకొన్నారు". నీవు కూడా ఇట్టి మూల్యము నీ జీవితములో నీ రక్షణ కొరకు చెల్లించాలి. ఇది ఒక పరీక్ష (ప్రకటన 2 : 10, 11). "నీవు నిత్యత్వము కొరకు పోరాడుచున్నావు". దేవుని యొక్క షరతులకు లోబడి ఆయనలో నమ్మకముగా జీవించాలి. ఇది నీ జీవితములో చేయవలసిన ముఖ్యమైన పని. ఇరుకు ద్వారములో ప్రవేశించుటకు ప్రయత్నం చేయండి. చాలా మంది ప్రవేశించాలని ప్రయత్నించెదరు గానీ ప్రవేశింపలేరు అని యేసు ప్రభువు చెప్పెను (లూకా 13:24). విగ్రహముల నుండి (1 యోహాను 5:21) కలుషితమైన లోకములో నుండి, (యాకోబు 1:27) సమస్తవిధమైన చెడుతనము నుండి (1 థెస్సలో 5:22) నిన్ను నీవు శుద్ధీకరించుకోవాలి. (1 తిమోతి 5:22) అశాశ్వతమైన లోక విషయాలయందు ఆసక్తి చూపవద్దు. పాపపు శోధనలను ఎదిరించాలి. ముఖ్యముగా అబద్ధపు బోధకుల బోధయందు జాగ్రత్తగా ఉండాలి. ఇట్టి బోధలు ఆత్మకు చేటు కలిగిస్తాయి. ప్రతీ వాక్యము కూడా బైబిల్‌లో నుండి తీసుకొని చదివి గ్రహించాలి. ఎదుటివారి వివరణల మీద ఆధారపడకూడదు.

దేవుని వాక్యము విని ఆ ప్రకారముగా చేయువాడే నా తల్లియు, నా సహోదరుడు అని యేసు చెప్పెను (లూకా 8:21) యేసుక్రీస్తు సంబంధులు పాపపు ఆశలను, కోరికలను సిలువవేసి యున్నారు (గలతీ 5:24). పరలోక రాజ్యములో ప్రవేశించేవారి పేర్లు ఏమనగా, పిలువబడినవారు, ఎంపిక చేయబడినవారు మరియు నిజాయితీగా వెంబడించేవారు (ప్రకటన 17:14). యేసు ప్రభువును నీవు ఎరిగి యుండకపోతే ఆయన కూడా మిమ్మును ఎరుగడు (మత్తయి 10:33, లూకా 12:45). క్రొత్త నిబంధన గ్రంధాన్ని చదివి ధ్యానము చేసి (2 పేతురు 1 : 5-10) జ్ఞాపకము ఉంచుకొని ఆ ప్రకారమే జీవించండి.

## పరలోక సంబంధ విషయాలపై మీ మనస్సును నిలపండి

క్రీస్తుతో కలసి నిత్యము జీవించండి

నిత్య, సంతోషము, మహిమ, ఘనత, మరియు శాంతి

మరణము, దుఃఖం, ఏడ్పు, ఏ విధమైన బాధలు లేవు

# నరకము, అగ్నిగుండము నీకొరకు సిద్ధముగా ఉన్నవి

# హెచ్చరిక :

నీవు గాని బైబిల్ గ్రంథం ప్రకారం రక్షింపబడకపోతే తృటిలో పొంచియున్న విశ్వంలోకెల్ల భయంకర అపాయమునకు దగ్గరలో ఉన్నావు.

## I. దేవుని కుమారుడైన యేసుక్రీస్తు నరకమును గూర్చి ఇట్లు వివరించినారు :



Don't let this happen to you!

1. అనేకులు మరణము తరువాత ప్రవేశించే స్థలము నరకం (మత్తయి 7 : 13, 14). ప్రియ చదవరీ ! నీవు కూడా ఈ అనేకులలో ఉండే నీవు కూడా నరకములో ప్రవేశించెదవు.
2. అది వెలుపటి చీకటి. అక్కడ ఏడ్పును, దుఃఖం మరియు పండ్లు కొరుకుటయు ఉండును (మత్తయి 24 : 51, 25:30).
3. శరీర భాగాలు సహితము కోల్పోవచ్చును గానీ అక్కడకు (నరకము) చేరకుండా ఉండుట (మత్తయి 18:8, 9)
4. నరకము అపవాదికి (సాతాను) అతని దూతల కొరకు సిద్ధపరచబడినది. (మత్తయి 25:41, ప్రకటన 20:10)
5. నరకము ఆరని అగ్నితో మండుతున్న స్థలము (మార్కు 9:43-48)
6. నీరు లేక అగ్నితో వేదనపడుతూ చింతించే స్థలము (లూకా 16:19-31)

## II. అగ్నిగుండము లేక అగ్ని సరస్సు అనగా (రెండవ మరణం)

1. గంధకముతో మండుచున్న అగ్ని సరస్సు (ప్రకటన 21:8)
2. మరణము మరియు మృతుల లోకము దీనిలో పడవేయబడుదురు (ప్రకటన 20:14)
3. వేదన పడుచున్నవారి బాధసహితమైన పొగ యుగయుగములు లేచును. వారికి విశ్రాంతి లేదు (ప్రకటన 14:11)

## III. నరకమంటే :

ప్రస్తుత జీవితము గాని, పురాణ సంబంధమైనది గాని, నమ్మితే ఉన్నది అనుకొనే నిజం గాని, ఒకని యొక్క ఊహాత్మకమైన కథగానీ (కట్టుకథ) నీ స్నేహితులతో విందుచేసుకుని ఆనందించే స్థలముగాని, సమాధిగాని, చార్లెస్ మాన్సన్, అడాల్ఫ్ హిట్లర్ గాని, బ్యాంక్ దోపిడీదార్లు ఉండే స్థలమని మాత్రం అనుకోవద్దు.

## IV. ఎవరు ఈ నిత్యమైన అగ్నిలోనికి త్రోసివేయబడుదురు ?

1. జీవగ్రంథంలో పేరులేనివారు (ప్రకటన 20:15)
2. పిరికివారు, అవిశ్వాసులు, అసహ్యులు, అనైతిక లైంగిక స్వభావం గలవారు, హంతకులు, మాంత్రికులు, విగ్రహారాధికులు, అబద్ధికులు, వ్యభిచారులు, స్వలింగ సంపర్కియులు, లోభులు, త్రాగుబోతులు, దోచుకొనువారు, దూషించువారు (ప్రకటన 21:8, 1 కొరింథీ 6 : 9, 10, గలతీ 5 : 19-21)
3. బైబిలు గ్రంథం ప్రకారం తిరిగి జన్మించని వారు (యోహాను 3 : 3-7)
4. తమ యెడల తప్పిదము చేసిన వారిని క్షమించలేనివారు (మత్తయి 6 : 14-15, మత్తయి 18 : 22-35)

బయటపడే అవకాశం లేదు. యుగయుగముల శిక్ష

నిరంతరం, ఏడ్పును, దుఃఖం, పండ్లు కొరుకుట

**నీవు నిత్యాగ్నిలోనికి త్రోయబడుదువా ?**

5. యేసు ప్రభువుతో జీవితము ప్రారంభము చేసి, ఆయనతో కలిసి నిలువలేక వేరొక మార్గములోనికి తొలగి పోయినవారు (1 యోహాను 2 : 24-25: 2 యోహాను 1:9, గలతీ 5:2-4, 1 కొరింథీ 15 : 1, 2) ,

6. ఫలించనివారు (మత్తయి 25 : 14-46; యోహాను 15 : 5, 6) చివరివరకు వెంబడింపనివారు (మత్తయి 10:22, యోహాను 6:66) విశ్వాసములో కొనసాగలేక శోధనలో పడిపోవువారు (లూకా 8:13. మత్తయి 13:21) శ్రమలు దేవుని ప్రజలకు పరీక్షలు (2 తిమోతి 3:12. లూకా 6:22. యోహాను 15:20)

7. మృగం యొక్క ముద్రకలిగియున్న వారు, ప్రతిమను పూజించువారు వారిలో రక్షింపబడి యేసుక్రీస్తు నందు విశ్వాసముతో నిలువలేక పోయినవారు కూడా నరకములో వేయబడుదురు (ప్రకటన 14:9-12. ప్రకటన 13:8-10)

8. సకల విధములైన పాపములు, చెడుతనము చేయువారు (మత్తయి 13 : 41, 42)

9. సత్యమును విడిచిపెట్టి దుష్టత్వము, స్వనీతిపై ఆధారపడువారు (రోమా 2:8)

**V. క్షమాపణ పొంది నిత్య నరకమును తప్పించుకొనుట :**

పాపమును విడిచిపెట్టి సంపూర్ణ విశ్వాసమును యేసు ప్రభువు నందు ఉంచుట వలన ఆత్మ రక్షింపబడుతుంది. (లూకా 13 : 3-5, అ.పో.కార్య. 20:21, 26:20) నిర్దోషమైన మనస్సాక్షితో (అ.పో.కా. 24:16) దుష్టతరము ముందు సిగ్గుపడక ఆయనను వెంబడించాలి. క్రీస్తు నందు మొదటి నుండి ఉన్న విశ్వాసము చివరి వరకు గట్టిగా కలిగి క్రీస్తులో పాలివారమై యుండవలెను (హెబ్రీ 3:14). నూతన నిబంధన గ్రంథమును పదేపదే చదువుకుంటూ ప్రవర్తనా విలువలను మార్చుకోవాలి. దేవుని గ్రంధము అధికార పూర్వకమైనది. సంపూర్ణమనది. కనుక వాక్యమును గ్రహించాలి, రక్షణ కలిగి ఉండాలి (2 తిమోతి 3 : 15-17). నీ నిత్యత్వ గమ్యస్థానము పరలోకమా ? నరకమా ? అనేది బైబిల్ సందేశాలకు అనుగుణంగా నీవు నిర్ణయించు కోవాలి. మరణించి నరకములో ప్రవేశించిన తరువాత రక్షించబడుటకు అవకాశం లేదు కనుక నీ రక్షణను ఈరోజే యేసు ప్రభువు నుండి పూర్ణ హృదయముతో అడిగి క్షమాపణ పొంది ఈరోజే సంపాదించుకో. మరణము వరకు ఆయను (యేసు ప్రభువు) వెంబడించు.

యేసు క్రీస్తు ఒక్కరే రక్షకుడు, మధ్యవర్తి, నిరీక్షణ మరియు తండ్రి యొద్దకు మార్గము. ఆయనను గాని తిరస్కరిస్తే నీకు నరకము తథ్యము. ఒక్కసారి నీవు రక్షింపబడి తప్పిపోయినా మరలా పశ్చాత్తాపముతో నీవు రక్షింపబడవచ్చును (లూకా 15 : 24, 32). క్రైస్తవ సంఘంలో సభ్యత్వము ద్వారా గాని, మంచి వ్యక్తిగా ఉండుట వలన గాని. బాప్తిస్మము తీసుకొనుట ద్వారాగాని, విశ్రాంతి దినాన్ని పరిశుద్ధ దినముగా ఆచరించుట వలన గాని నీవు రక్షింపబడవు. నిత్యాగ్ని తప్పించుకోలేవు. బైబిల్ ఒక్కటే దేవుని వాక్యము. మరి ఏ విధముగానూ రక్షింపబడలేవు.

# పాపమును విడిచిపెట్టు
# యేసుప్రభువును పరిపూర్ణముగా విశ్వసించు